# సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, మార్చి 30 : కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా వారికి భగవంతుడు బుద్ధి కలిగించాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కల్హేర్ గ్రామానికి చెందిన పోచబోయిన మాణిక్యం కవితల కూతురుకు మంజూరైన రూ.27 వేలు సీఎంఎఫ్‌ఆర్ చెక్కును అందజేశారు. మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, పార్టీ అధ్యక్షుడు రాంసింగ్, మాజీ అధ్యక్షుడు నారాయణరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు పండరి, నాయకులు ప్రభుగౌడ్, గంట విఠల్, రవీందర్‌రెడ్డి, సాయిరాం, సత్యగౌడ్, నర్సింహ గౌడ్, సాయిలు, ప్రశాంత్‌సాగర్, రాజు, రఘుగౌడ్, శివరాం నాయక్, జనార్దన్, హన్మాండ్లు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కలశయాత్ర ఊరేగింపు



బొల్లారంలో కలశ యాత్ర నిర్వహిస్తున్న ఒడిశా, బీహార్ మహిళలతో మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి దంపతులు

జిన్నారం, మార్చి 30 : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఒడిశా బీహార్ రాష్ట్రాలకు చెందిన ఉత్తరాది మహిళలు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కలశయాత్ర ఊరేగింపును అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఊరేగింపు యాత్రలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి దంపతులు పాల్గొన్నారు. తలపై కలశాలను పెట్టుకుని దారి పొడవున జై జై దుర్గామాత నినాదాలతో మున్సిపల్ వీధులను హోరెత్తించారు. అనంతరం స్థానిక దుర్గామాత ఆలయంలో మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు దీనానాద్, రాజారాం, శ్రీమన్నారాయణ, కృష్ణంరాజు, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు దుర్గావతి దేవి, పరం శీలా దేవి, ప్రమీలాదేవి, ప్రియాంక, మహిళలు పాల్గొన్నారు.

# వన్ టైం సెటిల్ మెంట్ స్కీమ్‌కు విశేష స్పందన



ఓటీఎస్ స్కీమ్‌లో అధికారులకు ఆస్తిపన్ను చెక్కు రూపంలో చెల్లిస్తున్న పారిశ్రామికవేత్తలు

జిన్నారం, మార్చి 30 : ఆస్తి పన్ను బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం వన్ టైం సెటిల్‌మెంట్ స్కీమ్ అందుబాటులోకి తీసుకురావడంతో బకాయిదారుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ మేరకు అధికారుల బృందం ఉగాది సెలవు దినం అయినా కూడా క్షేత్రస్థాయిలో ఆస్తి పన్ను వసూళ్ల ప్రక్రియలో పాల్గొన్నారు. పారిశ్రామిక వాడలోని మేడ్రిన్ లిమిటెడ్ పరిశ్రమ యజమాన్యం రూ. 5,93,280, ఎస్డీ స్టీల్ పరిశ్రమ యాజమాన్యం రూ. 1,82,002, విజేత ఎంటర్‌ప్రైజెస్ యాజమాన్యం రూ. 3,01,898, ఆస్తి పన్నులను చెల్లించేందుకు ముందుకు వచ్చారు. పలు గృహాల యజమానులు ఆస్తి పనులు ఓటీఎస్ లో చెల్లించారు. పన్ను వసూళ్లపై కమిషనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క రోజులోనే రూ. 11.20 లక్షల పన్నులను ఓటీఎస్ స్కీమ్‌లో వసూలు చేశామన్నారు. నేటి వరకు రూ.13. 75 కోట్ల ఆస్తి పన్ను వసూలు జరిగిందని తెలిపారు. నేటితో పన్ను గడువు ముగుస్తుందని పట్టణ ప్రజలు వేగంగా స్పందించి రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దాదాపు 85 శాతం ఆస్తిపన్ను వసూలు చేసి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంతో పాటు రాష్ట్రస్థాయిలో పదో స్థానంలో నిలవడంపై సంతోషం వ్యక్తం చేశారు. పన్ను వసూళ్లలో నిరంతరాయంగా పాల్గొంటున్న అధికారుల బృందాన్ని అభినందించారు. మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్వో నర్సింహులు, ఏఈ కిష్టయ్య, అకౌంటెంట్ శ్రీకాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్లు రఘురాం రెడ్డి, ప్రదీప్, మహ్మద్ అలీ, నారాయణ, కంప్యూటర్ ఆపరేటర్ హేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రసం ఆరోగ్యానికి మేలు

వేసవి నుంచి ఉపశమనానికి శీతల పానియాల కన్నా, చెరుకు రసం వైపే మొగ్గు



జహీరాబాద్, మార్చి 30 : ఎండ తీవ్రత రోజు రోజుకూ మరింత పెరిగిపోతుంది. ఉదయం, సాయంత్రం తేడా లేకుండా వేసవి తాపంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండల తీవ్రతతో ఉద్యోగ, కూలీ పనుల నిమిత్తం బయటకెళ్లే వారికి తిప్పలు తప్పడం లేదు. దీంతో ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందడానికి శీతల పానియాల కన్నా, చెరుకు రసం వైపే మొగ్గుచూపుతున్నారు. చెరుకు రసం తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు అని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### మిటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి..

ఎండ కాలం చెరుకు రసం తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మంచింది. చెరకు రసం లో మిటమిన్లు, ఖనిజాలు మెండుగా లభిస్తాయి. ఇందులో ముడి చక్కెర, ప్రొటీన్స్, ఫాస్ఫరస్, ఐరన్, కాల్షియం, మెగ్నిషియం పుష్కలంగా ఉంటాయి. శరీరాన్ని త్వరగా చల్లబరిచే గుణం కలిగి ఉంటుంది. ఎండకాలంలో చెరుకు రసం తాగితే వేసవి తాపాన్ని తగ్గించి, శరీరానికి తిరిగి శక్తిని అందిస్తుంది.



-గణపతిరావు, వైద్యాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం న్యాల్‌కల్

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

Telangana Today

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

సిద్ధిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657



కల్హేర్: ఖానాపూర్‌కేలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



రామచంద్రాపురం : ఓల్డ్ ఆర్సీపురంలోని హనుమాన్ ఆలయంలో పంచాంగ శ్రావణం వింటున్న బీఆర్‌ఎస్ నేతలు ఆదర్శ్‌రెడ్డి, తదితరులు



కోహీర్ : బడంపేట రాచన్నస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం వింటున్న భక్తులు



జహీరాబాద్ పట్టణంలోని పాండురంగా రుక్మిణీ ఆలయంలో పంచాంగ శ్రవణంలో వేదపండితులు వెంకట్‌జోషి



కొండాపూర్ : ఉగాది సందర్భంగా గంగారంలో ఎడ్ల బండ్లతో ఊరేగింపు చేస్తున్న యువకులు



హత్నూర : శేర్కాన్‌పల్లిలో రాశి ఫలాలు చదివి వినిపిస్తున్న పురోహితుడు

# ఘనంగా ఉగాది

సంగారెడ్డి జిల్లాలో ఆదివారం పట్టణాలు, ఆయా గ్రామాల్లో తెలుగు సంవత్సరాది విశ్వావసు ఉగాదిని పురస్కరించుకొని ఆలయాల వద్ద పంచాంగ శ్రవణం వినిపించారు. అనంతరం షడ్రచులతో కూడిన పచ్చడిని పంచిపెట్టారు. ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

-సంగారెడ్డి జిల్లానెట్‌వర్క్, మార్చి 30



గుమ్మడిదల: కల్యాణవేంకటేశ్వరస్వామి దేవాలయంలో పంచాంగశ్రవణాన్ని పఠిస్తున్న వేదపండితులు



జిన్నారంలో జరిగిన సంబరాల్లో ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తున్న గ్రామ యువకులు

# తాజ్‌మహాల్ తరహాలో అద్భుత కట్టడం!

- హజ్రత్ ముల్తానీ బాబా దర్గా
- పాలరాతిలో ధగధగ మెరుస్తున్న ముల్తానీ బాబా దర్గా పరిసరాలు
- కులమతాలకు అతీతంగా భక్తులు దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు



మెటల్‌కుంట చౌరస్తా సమీపంలోని జహీరాబాద్-బీదర్ ప్రధార రోడ్డుపై అద్భుతంగా నిర్మించిన ముల్తానీ బాబా దర్గా

జహీరాబాద్, మార్చి 30 : మొఘల్ చక్రవర్తి షాజహాన్ ఆగ్రాలో అద్భుతంగా కట్టిన తాజ్‌మహాల్ మాదిరిగానే సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని మెటల్‌కుంట గ్రామ చౌరస్తా సమీపంలోని ముల్తానీబాబా దర్గాను అదే తరహాలో తీర్చిదిద్దారు. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని జహీరాబాద్-బీదర్ ప్రధాన రోడ్డు మార్గంలో నిర్మించిన హజ్రత్ ముల్తానీబాబా దర్గాను చూపరులకు ఎంతగానో అకట్టుకుంటుంది. ఈ రోడ్డు మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు, వాహన చోదకులు తాజ్‌మహాల్ మాదిరిగా ఉన్న ముల్దానీ బాబా దర్గా వద్ద కాసేపు అగి చూడాల్సిందే. అద్భుతంగా నిర్మించిన దర్గా పరిసరాలో ప్రజలు, వాహనచోదకులు తిరుగుతూ సెల్ఫీలతో కాలక్షేపం చేస్తుంటారు. దశాబ్దానికి పైగానే తాజ్‌మహాల్ తరహాలో ముల్తానీ బాబా దర్గాను రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. ఈ దర్గా పరిసరాలను గోడలను కట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్, కడప జిల్లాల నుంచి సున్నపు రాయిని తెప్పించి బట్టి ల్లో కాల్చి ప్రత్యేక రాయితో నూర్పిడి చేసి వినియోగించారు. దర్గాతో పరిసరాల్లో గోడల నిర్మాణంలో ఎక్కడ సిమెంట్, ఇసుక వాడకపోవడం గమన్హారం. జైపూర్ నుంచి ప్రత్యేక పాలరాతిని తెప్పించి దర్గాను ధగధగ మెరిసేలా అద్భుతంగా తీర్చిద్దారు. జహీరాబాద్-బీదర్ ప్రధాన రోడ్డు రహదారిపై ఉన్న ముఖ ద్వారంతో పాటు దర్గా చుట్టూ గుమ్మటం వంటి అకారంలో నిర్మించిన గదులు దర్గాను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వినియోగిస్తుంటారు. ప్రతి నెల ఇక్కడ జరిగే వేడుకలకు కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు వచ్చి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్శించుకుంటారు. దర్గాకు నాలుగువైపులా నాలుగు ద్వారాలతో నిర్మించిన అపురూప కట్టడం పక్కనే 150 అడుగుల ఎత్తులో నిర్మించిన ఏక్ మినార్ భారీ స్తూపం చూపరులకు ఎంతగానో అకట్టుకుంటుంది. ఏదిఏమైనప్పటికీ ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలోని తాజ్‌మహాల్‌ను చూసేందుకు వెళ్లకపోయిన ముల్తా నీ బాబా దర్గాను చూసిన వారంత తాజ్‌మహాల్‌ను చూశామనే ఫిలింగ్‌తో ప్రజలు, వాహనచోదుకులు సెల్ఫీలను దిగుతూ వెళ్లిపోతున్నారు.

# రంజాన్‌కు సర్వం సిద్ధం



జహీరాబాద్ పట్టణ సమీపంలో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధం చేసిన ఈద్గా

జహీరాబాద్, మార్చి 30 : ముస్లింల పవిత్ర రంజాన్ మాసం ఆదివారంతో ముగియనున్నది. నెల రోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు చివరి రోజు సోమవారం ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ చేసిన తర్వాత రంజాన్ పండుగ శుభకాంక్షలను తెలుపుకోవడం ఆనవాయితీ. ఇందులో భాగంగా రంజాన్ పండగ ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలంలోని గ్రామాల్లో ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లోని ఈద్గాలు, మసీదులను శుభ్రం చేసి సున్నం, రంగులతో అలకరించి విద్యుత్ దీపాల కాంతులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఈద్గాలు, మసీదుల వద్ద నిర్వహకులు షామియానాలు, తాగునీరు ఏర్పాటు చేశారు.

వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో చిన్న, పెద్ద, ముసలి అనే తేడా లేకుండా ఉపవాస దీక్షలు చేపట్టి తరాబీ నమాజ్ చదివి పండుగ వేడుకలను జరుపుకోనున్నారు. రంజాన్ పండుగ కోసం వివిధ ప్రాంతాల్లో ఉన్న ముస్లింలు తమ కుటుంబ సభ్యులు గ్రామాలకు చేరుకోవడంతో ఆయా మండలంలోని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# ఇదేం తీరు సారు.. దారులు మూసేశారు

హుస్నాబాద్‌టౌన్, మార్చి 30: ఎవరైనా కార్యాలయానికి నేరుగా చేరుకునే విధంగా ఏర్పాట్లు చేస్తారు.. ఇక్కడ మాత్రం నేరుగా కార్యాలయానికి రాకుండా తాళ్లు, బోర్డులు అడ్డం పెట్టి విచిత్రమైన పనులకు తెరతీశారు హుస్నాబాద్ మున్సిపల్ అధికారులు. కరీంనగర్‌రోడ్‌లోని మున్సిపల్ నూతన భవనంలోకి వివిధ అవసరాల నిమిత్తం వచ్చే వాహనాలు సెల్లార్‌కిందికి తీసుకువస్తున్నారనే కారణంతో దారులను మూసేశారు. సెల్లార్‌వద్దకు రాకుండా వాహనాలను మరో చోట నిలుపాలనే బోర్డులు పెట్టాల్సి ఉండగా కాలినడకన వచ్చేవారు రాకుండా దారికి అడ్డంగా తాళ్లుకట్టడం ఏమిటనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత ఎండాకాలంలో కార్యాలయానికి వచ్చే వాహనాలకు నీడ కల్పించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులదే అనే విషయాన్ని మర్చిపోయి తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం ఏమిటని బీఆర్‌ఎస్ నాయకుడు వాలనవీన్‌రావుతోపాటు పలువురు ప్రశ్నిస్తున్నారు.




హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయానికి రాకుండ అడ్డంగా పెట్టిన తాళ్లు, బోర్డులు



మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఎండలోనే ఉన్నపలు వాహనాలు

# మల్లన్నను దర్శించుకున్న మాజీ జడ్పీటీసీ

నిజాంపేట, మార్చి 30 : ఉగాది పండుగ సందర్భంగా చల్మెడలోని మల్లన్న స్వామిని ఆదివారం మాజీ జడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సిద్ధిరాంరెడ్డి, స్వామి, మధు తదితరులు ఉన్నారు.



చల్మెడ మల్లన్నను దర్శించుకుంటున్న మాజీ జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మల్లేపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న అధికారులు

కొండాపూర్, మార్చి 30 : మండల పరిధిలోని మల్లేపల్లిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చొరవతో ఆదివారం కొండాపూర్ మండల ఉప తహసీల్దార్, మల్లేపల్లి ప్రత్యేక అధికారి మర్రి ప్రదీప్ చేతుల మీదుగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్ మాట్లాడుతూ గ్రామానికి ఎస్సీ కాలనీలో రూ. 9 లక్షలతో ఎంజీఎన్ ఆర్‌ఈజీఎస్ పనులును చేపట్టామన్నారు. ఇందుకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనావాన్, జడ్పీటీసీ సభ్యరాలు పద్మావతీ పాండురంగం, స ర్పంచ్ శీవలీలా జగదీశ్వర్, నాయకులు నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాందాస్, మాజీ ఉపసర్పంచ్ రామప్ప, మాజీ సర్పం చ్ ఈ మాణయ్య, వార్డు సభ్యులు సధాకర్, భాస్కర్ లక్ష్మీకాంతరెడ్డి, రాజీరెడ్డి, సతీశ్, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఉగాది కవిత పోటీల్లో సత్తాచాటిన
# ప్రభుత్వ ఉపాధ్యాయుడు



కవి, ఉపాధ్యాయుడు మొగిలిమాల

జిన్నారం, మార్చి 30 : జిన్నారం మండలం కొడకంచి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, కవి మొగిలి మాల కవి సమ్మేళనంలో ప్రతిభ చాటి ప్రశంసా పత్రాన్ని సాధించారు. కరీంనగర్ జిల్లాకు చెందిన మహతి సాహితీ కవి సంగమం ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఆదివారం నిర్వహించిన ఉగాది కవితోత్సవం పోటీల్లో దాదాపు వంద మంది పాల్గొన్నారు. వీటిలో అద్భుత కథనాలను ఎంపిక చేసిన నిర్వాహకులు ఉపాధ్యాయుడికి ప్రశంసాపత్రాన్ని అందించారు. విమొగిలి మాల సంతోషం వ్యక్తం చేశారు.

# కారు డ్రైవర్‌పై కేసు నమోదు

కల్హేర్, మార్చి 30 : జాతీయ రహదారిపై సరైన మార్గంలో వెళ్తున్న స్కూటీని రాంగ్ రూట్లో వచ్చి ఢీకొన్న కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో బిచ్చయ్య తెలిపారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కంభపురం గ్రామానికి చెందిన నాయికిని భూమేశ్, శ్రీకాంత్ 161 నంబర్ జాతీయ రహదారిపై సంగారెడ్డి వెళ్తున్నారు. ఈ క్రమంలో కల్హేర్ మండలం దేవునిపల్లి గ్రామ శివారులో వీరు వెళ్తున్న రవాదారిపై రాంగ్ రూట్లో ఎదురుగా కారు వచ్చి ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్సనిమిత్తం సంగారెడ్డికి తరలించారు. బాధితుల బంధువు ఇప్ప కేశ య్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బీఆర్‌ఎస్ నాయకుడి మృతి

గుమ్మడిదల, మార్చి 30 : మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కమ్మరి భిక్షపతి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. ఆదివారం ఉదయం ఆయన మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మ్యాకం తిరుమలవాసు, మురళీ, జయశంకర్‌గౌడ్, వీరభద్రస్వామి ఆలయకమిటీ చైర్మన్ మద్దిప్రతాప్‌రెడ్డి, నాయకులు మద్ది వీరారెడ్డి, నరహరి సంతాపం తెలిపారు. ఆయన పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# మహిళ దారుణ హత్య

జహీరాబాద్, మార్చి 30 : జహీరాబాద్ పట్టణంలో ఉగాది పండుగ పూట దారుణం చోటుచేసుకుంది. స్థానిక పట్టణంలోని పస్తాపూర్‌లో ఆదివారం ఉదయం ఓ మహిళ (55)ను గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి కండ్లలో కారం చల్లి, గ్యాస్ సిలిండర్‌తో దాడి చేసి దారుణ హత్యకు పాల్పడ్డారు. ఈ హత్యకు గురైన మహిళ ఝరాసంగం మండలంలోని చిలేమామిడికి చెందిన లక్ష్మిగా గుర్తించారు. ఈ విషయం తెలిసిన వెంటనే జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, పట్టణ సీఐ శివలింగం, ఎస్సై కాశీనాథ్ సిబ్బందితో సంఘటన స్థలాన్ని సందర్శించారు. హత్యకు గురైన మహిళకు కుమారుడు ఉన్నాడని, అతను హైదరాబాద్‌లో చదువుకుంటున్నట్లు తెలిసింది. కొంత కాలం గా ఆమె పస్తాపూర్‌లో అద్దె ఇంట్లో ఉంటూ కూలీ పనులు చేస్తు జీవిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జహీరాబాద్ పట్టణ పోలీసులు తెలిపారు.

# హెడ్గెకార్ కృషి ఎనలేనిది

జహీరాబాద్, మార్చి 30 : హిందూ సమాజాన్ని సంఘటితం చేసేందుకు డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గెకార్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను స్థాపించి ఎంతో కృషి చేశారని జహీరాబాద్ నగర సంఘ్ చాలక్ డాక్టర్ సురేశ్‌కులకర్ణి, వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి అన్నారు. పట్టణంలోని శిశుమందిరంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గెకార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్ నగర కార్యనిర్వాహణ మహేశ్, తదితరులు పాల్గొన్నారు.